సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 05, నవంబర్ 2024 పేజీలు - 8

# గుప్తనిధుల కోసం తవ్వకాలు



## మట్టితో పూడ్చివేసిన ఆనవాళ్ళు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు సూర్య దేవాలయంలో తవ్వకాలు చేపట్టారు. ఈ ఘటన శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో ఆదివారం రాత్రి చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... నిర్మానుషమైన ప్రాంతంలో ఆలయం ఉండడంతో గుప్త నిధులు తవ్వేముఠా సభ్యుల కళ్ళు ఈ సూర్యదేవాలయం పై పడింది. గత రాత్రి ఆలయానికి ఇరువైపు ఉన్న మండపం కింద భాగంలో గుణపాలతో రాత్రిళ్లు తవ్వకాలు జరిపారు. తవ్వకాలను కొంత భాగం మట్టితో పూడ్చివేసిన ఆనవాళ్ళు ఉన్నాయి. మిగతా 2లో

# కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లతో కోరారు. సోమవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో సుపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఆమె స్పష్టత నిస్తూ ఇది జనగణన, కుల గణన కాదని చెప్పారు. కేవలం సమాచార సేకరణ మాత్రమేనని అన్నారు. ఎన్యుమరేటర్లు మున్సిపల్, గ్రామస్థాయిలో వార్డు నుండి మొదలుకొని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ, నమోదును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అలాగే సర్వే నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహమద్ తదితరులు హాజరయ్యారు.

# పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనం జారికై నూతన గైడ్లైన్స్ జారీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అదే విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు. పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్‌సి అభివృద్ధి శాఖ డిడి, జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వినయ్ కృష్ణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాల పై అధికారులు దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రభుత్వ ప్రాధాన్య పథకాల పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలపై జిల్లా అధికారులు మొదలుకొని, గ్రామస్థాయి వరకు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నదని, సంబంధిత శాఖల అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా పద్ధతి ప్రకారం ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరో కార్యక్రమం సామాజిక, ఆర్థిక, విద్య,రాజకీయ, కుల సర్వే అతిముఖ్యమైందని, ఈ సర్వే కేవలం సమాచార సేకరణకు మాత్రమే ఉద్దేశించిందని ఆమె స్పష్టం చేశారు. ఈ సర్వేలో భాగంగా ఈనెల 6 నుండి ఎన్యుమరేటర్లు మిగతా 3లో

# మెడిసిన్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థికి చేయూతనిచ్చిన మంత్రి, ఎమ్మెల్యే





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల యల్లయ్య, ఉప్పలమ్మల కూతురు దంతాల అనూష 2024 మెడిసిన్‌లో సీటు సంపాదించింది. అనూష తల్లిదండ్రులది రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంభం కావడంతో అనూష చదువుకై ఆర్థిక సహాయం కోరుతూ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌లను కలసి అనూష ఆర్థిక పరిస్థితిని

మిగతా 3లో

# బాధిత కుటుంబాలకు అభినవ యూత్ ఆధ్వర్యంలో చేయూత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్ వారి అధ్యర్యంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మ హత్య చేసుకున్న రావుల నాగేష్, అనారోగ్యంతో మరణించిన మారేపల్లి శేఖర్ కుటుంబ సభ్యులకి సోమవారము 100 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేసి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జోగు రవీందర్, ఉపాధ్యక్షులు సుంకి సాయి కుమార్, కార్యదర్శి వేముల నరేష్, సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి, క్రీడాల కార్యదర్శి సిద్దుల దయాకర్, సాంస్కృతిక కార్యదర్శి బిజ్జా బాలకృష్ణ, విడెం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీషియన్ కోర్సును నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ, పట్టణ నిరుద్యోగ యువతులకు బ్యూటీషియన్ కోర్సుకు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ఆర్ లక్ష్మి సోమవారము ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు బ్యూటీషియన్ కోర్సుకు గాను రెండు నెలల కాలపరి మితి, పదవ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల 18 నుండి 35 వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డులతో నవంబర్ 11న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన భాస్కర్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మాధగోని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు పట్టణ కేంద్రానికి చెందిన భాస్కర్ మెడికల్ షాప్ యజమాని కొండూరు భాస్కర్ సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గరిసె రవి బత్తిని పాండు మాధగోని యాదగిరి గౌడ్ ఎండి ఖుర్షిద్ మైసోల్ల ప్రవీణ్ ఆదిమూలం సోమేశ్ మైసొల్ల వెంకటేశం గుండాల సాయి ఉపేందర్ దుర్గా బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ప్రభుత్వం నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి

## ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి



వలిగొండ, మేజర్‌న్యూస్ : ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతి, యువకులకు 4016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిందని దానిని వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ మండల మహాసభ మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుమీద రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని వారు అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేరుకే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిందని కాని దాని విధి విధానాలను రూపొందించలేదని వెంటనే జాబ్ క్యాలెండర్ విధి విధానాలను రూపొందించి ఉద్యోగ నియామకాలుచేపట్టాలని, రాష్ట్రంలో యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో అనేక మంది డిగ్రీలు, పీజీలు చేసి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని, యువజనులు అనేక చెడు వ్యసనాలు బానిస అవుతున్నారని వాటి బారిన పడకుండా ఉండాలని, గ్రామాల్లో గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటివి విచ్చల విడిగా దొరుకుతున్నాయని వాటిని అరికట్టాలని అన్నారు. ఈ నెల 10,11 తేదీలలో వలిగొండ మండల కేంద్రంలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ద్యానబోయిన యాదగిరి,వడ్డెమాన్ మధు, దేశపాక బాబు,ఆకుల రాజు, పెద్దబోయిన బీమరాజు, మారబోయిన ప్రశాంత్, జరుగుమళ్ల శ్రీకాంత్, అనగంటి గణేష్,నల్లగంటి మల్లేష్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమం



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమము. అని మలిదశ.ఉద్యమకారులు సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్నారు ఉద్యమకారులకు కనీసం గుర్తింపు లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా ఏ పార్టీలో ఉన్న అందరి లక్ష్యం ఉద్యమకారుల ఐక్యతని వారున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్. పిట్టల విజయలక్ష్మి కొత్త రామచందర్ గంగదారి సత్తయ్య పబ్బు లక్ష్మయ్య, బైరు సైదులు, మంచి లింగయ్య, జోగు యాదయ్య, నల్లబోలు వెంకటేశం, మొగిలిపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులకు వినతి పత్రం

## అక్రమ డిప్యూటేషన్లను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ




హాలియా, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హాలియా డిప్యూటీ తహసిల్దారు రఘు ఆర్ఐకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలను కాదని చెప్పి అక్కడ విద్యార్థులు ఉన్న తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్లకు నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం అవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు విద్యను కోల్పోయే ప్రమాదంలో పడి సబ్జెక్టు సంబంధించిన టీచర్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉందని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాం అదే విధంగా నల్లగొండ జిల్లాలో కోంత మంది ఉపాధ్యాయులు ప్రభుత్వం చేసిన బదీలీలలో స్పౌజ్ లేకున్నా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన వారంరోజుల్లోనే తిరిగి వారికి పోస్టింగ్ ఇచ్చిన నల్లగొండ జిల్లా డిఇఓ పై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు గోపి, శివరాం, వరప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ అమరవీరుల వారోత్సవాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలం మంగాపురంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వార్షికోత్సవ సందర్భంగా జెండా ఎగరేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఒకటో తారీకు నుంచి తొమ్మిదో తారీఖు వరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ భూమి కోసం భుక్తి విముక్తి కొరకు ఎందరో వీరులు ఈ నవంబర్ నెలలోనే తమ ప్రాణాలను త్యాగం చేశారని గోదావరి ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కూడా నవంబర్ 9వ తారీఖున మరణించారని వారికి విప్లవ జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో కోడి సైదులు గండు వెంకన్న, కోడి వెంకటేశ్వర్లు, బత్తిని సైదులు, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు

(మొదటిపేజీ తరువాయి)

తవ్వకాలు జరిపే సమయంలో పెద్ద ఎత్తున పూజలు అష్టదిగ్బంధనం చేసిన దృశ్యాలు కనిపిస్తుండడం గమనార్హం. గుప్త నిధుల లభించాయినే ఊహగానాలు గుప్పుమనాయి. రాత్రిళ్ళు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మకాం వేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలోని కొంతమంది యువకులు సంఘటనను చూసి గ్రామస్తులకు తెలియజేశారు. జరిగిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనిగ్రామస్తులు కోరుతున్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు అన్నారు. సోమ వారం సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని హైదరాబాదులో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా మండల సర్పంచ్లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పోగుల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, బిచ్చు నాయక్, భాస్కర్ నాయక్, మహేందర్, రామోజీ నాయక్, బాలకృష్ణ, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** మాజీసర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వాలని డిమాండ్



చేస్తూ హైదరాబాదులో నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ తాము సర్పంచులుగా ఉన్నప్పుడు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బిల్లులు రావలసి నందున రాష్ట్ర కమిటీ ధర్నా కార్యక్రమం చేపడితే దానికి వెళ్లకుండా అర్ధరాత్రి ఇండ్లల్లకు పోలీసులు వచ్చి అక్రమంగా అరెస్ట్ చేశారని చెప్పారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు ఆకుల వీరయ్య,మోహన్ బాబు, శ్రీను, కర్ణాకర్, ఎర్ర శోభ, రవి లు ఉన్నారు. వీరికి మండల శాఖ అధ్యక్షులు ఎస్. రఘునందన్ రెడ్డి, దూపటి రవి మద్దతు తెలిపారు.

**పెన్‌పహాడ్ :** రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం పిలుపు మేరకు హైదరాబాదులో



పెద్దమ్మ గుడి వద్ద నిరసన కార్యక్రమానికి ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని మాజీ సర్పంచులను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సొంత నిధులతో పనులు చేసి బిల్లులు కోసం ఎదురు చూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి కాలం ముగిసి 11 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో వడ్డీలకు తెచ్చి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు నెలకొందని, సర్పంచుల కుటుంబాలను కాపాడవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని మాజీ సర్పంచులు అన్నారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇచ్చిన తర్వాతనే రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. ప్రభుత్వం మాజీ సర్పంచులపై వివక్ష చూపొద్దని అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆంగోత్ యాదగిరి నాయక్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించగా, అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు బిట్టు నాగేశ్వరరావు, నెమ్మాది నగేష్, అంగోత్ సైదానాయక్, మాజీ సర్పంచుల భర్తలు బండి రామకృష్ణారెడ్డి, కొండేటి సుధాకర్, భూక్య రవీందర్, బోలక బొబ్బయ్య, తదితరులు ఉన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** తమ పదవీకాలంలో రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు సోమవారం హైదరాబాదులో తలపెట్టిన శాంతియుత నిరసనకు బయలుదేరుతున్న వారిని పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలలో



అభివృద్ధి పనులు చేశామన్నారు. శాంతియుత నిరసనకు వెళ్తున్న తమను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు షేక్ అలీ, అన్నెం కొండారెడ్డి, గల్లా సైదులు, కీత ధనమూర్తి, అద్దంకి సైదేశ్వర రావు, పాల్గొన్నారు.

**నూతనకల్ :** తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర



ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచ్‌ల ఉద్యమాన్ని అణిచివేయడం, సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం బాధాకరమని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి అన్నారు. సోమవారం సర్పంచుల పెండింగ్ బిల్లుల విషయమై హైదరాబాద్‌కు బయలుదేరి వెలుతున్న సర్పంచులను పోలీసులు మార్గమధ్యలో అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరు కోసం చేసిన అభివృద్ధి పనుల విషయమై రావలసిన బిల్లుల కోసం రిలే నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వం స్పందించలేదు కానీ, చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేయాగానే రాత్రికి రాత్రి పోలీసుల ద్వారా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదని అన్నారు. శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్య అని సర్పంచులు తమ బాధలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొంపల్లి రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**మర్రిగూడ :** పెండింగ్‌లో ఉన్న సర్పంచ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ హైదరాబాదులో తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులు మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, కొండూరు మాజీ సర్పంచ్ కుంభం మాధవరెడ్డిలను ముందస్తు అరెస్టు చేశారు. వారి సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై రంగారెడ్డి వెల్లడించారు.

# ప్రభుత్వ పథకాల పై అధికారులు దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకుగాను జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్‌ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా తయారు అనంతరం ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య సంస్థలు కాకుండా మనుషులు నివసిస్తున్న అన్ని ఇండ్లకు వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించాలని, వివరాల సేకరణ అనంతరం ఆ ఇంటికి స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు .సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం అవసరమని, 100% చిత్తశుద్ధితో సామాజిక, ఆర్థిక, విద్య,రాజకీయ, కుల సర్వేను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కాగా ఈ సోమవారం (45) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం పింఛన్లు, విద్య ,ఉపాధి,వ్యక్తిగత అంశాలు, తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ఉన్నారు.

# నిరుపేద విద్యార్థికి చేయూతనిచ్చిన మంత్రి, ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. కాగా వెంటనే స్పం దించిన శాసనసభ్యులు మందుల సామేల్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లక్ష రూపాయలు తక్షిణ ఆర్థిక సహాయం చేయడంతో పాటు అనూష ఐదు సంవత్సరాల మెడిసిన్ చదువుకై అయ్యే ఖర్చును అంతా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఇలా అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేసి మంత్రి, ఎమ్మెల్యేలు వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అనూష ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఆమె చదువు కొరకై ఆర్థిక సహాయం చేసినందుకు మంత్రి, ఎమ్మెల్యే లకు ఎర్రపహాడ్ కాంగ్రెస్ కమిటీవారు కమిటీ తరపున,తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు పసుల రవి యాదవ్, గుర్రం విజయ్ కుమార్, లింగాల సత్తయ్య,ఇరుగు శ్రీరాములు, షేక్ పాషా, దంతాల ఇద్దప్ప, మద్దిరాల శంకర్, ధర్మారపు మధుసూదన్, దంతాల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సిఐ చరమందరాజు గరిడేపల్లి ఎస్ఐ నరేష్ మండలంలో కొత్తగూడెం గ్రామంలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాల పై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ఐ నరేష్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల పై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న మనం మూఢనమ్మకాలు నమ్మకూడదని తెలియజేశారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెపారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురలింగం, క్రిష్ణ, నాగార్జున ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రానికి చెందిన ఉప్పరి నర్సమ్మ ఇటీవల మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌటే అచ్చాలు, సున్నంబటి బాబు, కానుగంటి మధు,రాములు, గౌటే మల్లేశం, ఉప్పరి భరత్, శంకరయ్య, సత్తయ్య, బాలయ్య, కరుణాకర్,నరసయ్య, గొల్లన ప్రశాంత్, భాను,గణేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# రాష్ట్రస్థాయి పోటీల్లో కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారికున్న నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పోటీల్లో విద్యార్థులు గెలిచేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు అక్షయ్, సాదిక్, హరీష్ కుమార్, ప్రవళిక, విగ్నేశ్వర చారిలు గోల్డ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ, సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, బాల సాహిత్య పుస్తక, కథా రచయిత ఎం.జానకిరామ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆగిన నిర్మాణంను వెంటనే చేపట్టాలి

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కిశోర్ ప్రతి పాదనలో 100పడకల ఆసుపత్రి 45కోట్ల రూపాయలతో మంజూరి చేసి అప్పటి మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనతో కొత్త భవన నిర్మాణ పనులు ప్రారంభించిన కొద్ది కాలములోనే నిర్మాణ పనులు ఆగడం బాధాకరంగా ఉందని మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆవేదనను వ్యక్తం చేసినారు. 8నెలలైన తిరిగి ప్రారం భిం చనందున మండల టిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో తుంగతుర్తి మేయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి గేటుముందు మోకాళ్ళ పై నిలబడి నిరసన తెలియ చేస్తూ ఆగిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో మందుల కొరత. డాక్టర్ల కొరత నివారించాలని. డిజిటల్ ఎక్స్ రే. అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని నిరసన తెలియ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, కొండగడుపుల నాగయ్య, తుమ్ బిక్సమ్, నరేష్ నాయక్, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, మల్లెపాక రాములు, వీరయ్య, పోలేపాక సోమయ్య. గునిగంటి యాదగిరి, గుండ్ల వెంకన్న, మాన్సింగ్ నాయక్, పులుసు ఉప్పలయ్య, కొల్లూరి మహేందర్. మల్యాలా రాములు, జటంగి రవి, గుగులోతు రవి నాయక్, అన్నీబోయిన సురేష్, తునికి లక్ష్మి పాల్గొన్నారు.

# కుల గణనలో మాదిగలు అప్రమత్తతో ఉండాలి"

### బర్రె జహంగీర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామాలు, పట్టణాల్లో కుటుంబాల వద్దకు వెళ్ళి సర్వే నిర్వహించే ఎన్యూమరేటర్స్ సర్వే ఫార్మాట్లోని అన్ని కాలాలను సక్రమంగా నింపే విధంగా ముఖ్యంగా కులం పేరును అడిగి ఆయా కులాలకు సూచించిన కోడ్ ని, అన్ని వివరాలు సరిగ్గా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్ నింపిన సర్వే ఫార్మాట్‌ని కుటుంబ సభ్యులు చూసుకునే అవకాశం సమయం ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల ఘణనలో మాదిగలు చాలా అప్రమత్తంగా ఉండాలని సమాచారం సరిగ్గా నింపుతున్నార లేదా అనేది జాగ్రత్తగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# తాంబూల వాయినము కౌంటర్‌ను ప్రారంభించిన ఈవో, అనువంశిక ధర్మకర్త



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్తీక మాసము పునస్కరించుకొని సామూహిక దీపోత్సవములో భాగముగా సోమవారం నుండి కార్తీక మాసము వరకు ప్రతిరోజు సాయంత్రము 6 గంటల నుండి అఖండ దీపారాధన వద్ద మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, కనుము, వక్కలు, ఖర్జూర పండు, తమలపాకులు, గాజులు, లడ్డు ప్రసాదము తాంబూలములను ఉచితముగా వాయినముగా ఇచ్చు కౌంటర్‌ను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు, దేవస్థాన అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి ప్రారంభించినారు. అదే విధముగా కార్తీకమాసము సందర్భముగా శివాలయము వద్ద దేవస్థానము తరపున కూడా దీపారాధన కార్యక్రమము, శుక్ర, శని వారములతో పాటు ప్రతి సోమవారం కూడా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది.

# సింగారెడ్డిపాలెం వివోఏగా పేర్ల గీత ఏకగ్రీవ ఎన్నిక

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం చెందిన 35 సమభావన సంఘాల అధ్యక్షురాల్లు గ్రామ ఆర్గనైజింగ్ అసిస్టెంట్‌గా పెర్ల గీతను సోమవారం ఏపీఎం అజయ్ నాయక్, శ్రీనిధి మేనేజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామంలో 45 సంఘాలు ఉండగా సమావేశమునకు 35 సంఘాల అధ్యక్షురాల్లు హాజరైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, సంఘ బంధం అధ్యక్షురాలు రావి శైలజ, ఉపాధ్యక్షురాలు కంచర్ల లలిత, కార్యదర్శి రౌతు శాంతమ్మ, కోశాధికారి గుణగంటి చంద్రకళ, 35 సమభావన సంఘాల అధ్యక్షురాల్లు, తదితరులు ఉన్నారు. అయితే గతంలో విఓఏగా నూతనంగా ఎన్నికైన గీత భర్త గణేష్ విఓఏగా కొనసాగేవాడు.

# అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని మోడల్ స్కూల్ అనంతారంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తూ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద జీతాలు రావాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సంజీవ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోంబాబు, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య, తిరుమలగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె.వెంకటయ్య, సీనియర్ నాయకులు చల్లగుండ సోమయ్య, ఆర్. యాదయ్య, డి శ్రీనివాసచారి, డి ఎల్లయ్య, దుర్గాప్రసాద్, రాంపల్లి యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన కార్యక్రమం

త్రిపురారం, మేజర్‌న్యూస్ : నవంబర్ 4. మండల కేంద్రంలోని సాయిబాబా ఆశ్రమంలో నవంబర్ 2 నుండి డిసెంబర్ 2 వరకు కార్తీక మాసం సందర్భంగా స్వాములకు నిత్యనదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి చంచల రాంబాబు అనుముల సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో స్వాములు నిత్యానదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య స్వామి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ ఫౌండేషన్ కార్యాలయంను ప్రారంభించిన ఆర్ఐలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో సోమవారం ఆర్ఐలు రంజిత్ రెడ్డి, అజీజ్ ఉన్నిసా ఎస్వీఆర్ ఫౌండేషన్ సంస్థ కార్యాలయంను సోమవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన నాటి టీడీపీ నేత ఎడవల్లి సంజీవరెడ్డి 15 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సంజీవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అఖిల్ రెడ్డి ఎస్వీఆర్ ఫౌండేషన్ను సంస్థను స్థాపించాడు. గ్రామంలో తన సంస్థ కార్యాలయంను ప్రారంభించి. యువతి, యువకులకు క్రీడల్లో ఆసక్తి పెంచే విధంగా క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం తమ ముఖ్య ఉద్దేశమని ఎడవెల్లి అఖిల్ రెడ్డి తెలిపారు. తమ సంస్థ ద్వారా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా గ్రామ వికలాంగుడు షేక్ రంజాన్‌కు 25 కేజీల బియ్యంను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సౌజన్య, యాదగిరి, సతీష్, సురేష్, శ్రవణ్ రెడ్డి, సుందర్ పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో సోమవారం మండల పశు వైద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాడి రైతులకు టీకాల ఆవశ్యకతను గురించి వివరించారు. ప్రతీ పశువుకు చెవికి టాగ్ వేసి, ఆ సమాచారాన్ని ఆన్లైన్‌లో నమోదు చేయడం ద్వారా రైతులకు రానున్న రోజుల్లో మరిన్ని సేవలందనున్నాయని, ప్రతీ రైతు తమ పశువులకు చెవికి టాగ్ వేయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

# టిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ఒగ్గు దేవయ్య

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఒగ్గు దేవయ్య మాదిగను టీఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఒగ్గు దేవయ్య మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం నా ప్రాణం ఉన్నంతవరకు పోరాటం చేస్తానని ఆయన అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన టిఎంఆర్పిఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం, జిల్లా కార్యదర్శి మామిడి సైదులు, ఒగ్గు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం మండల కేంద్రంలో సోమవారం రోజున హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల భారతమ్మ కాటన్ మిల్ నందు పత్తి కొనుగోలు కేంద్రంను సీసీఐ బ్రాంచ్ పత్తి కొనుగోలు అధికారి దినేష్ టెలి ప్రారంభించారు. అనంతరం దినేష్ టెలి మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రంలో పత్తి తేమశాతం 8% నుండి 12% వరకు మాత్రమే కొనుగోలుకు అనుమతి ఉన్నందున రైతులు తమ పత్తిని ఆరబెట్టుకొని రావాలని,దళారులని నమ్మి మోసపోవద్దని, పని దినములు సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రముకు తీసుకురావచ్చు అని తెలిపారు.ఏదైనా రైతులకు సహాయం కావాలంటే సీసీఐ బ్రాంచ్ కార్యాలయం నెంబర్ 0870-2565077 కి సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి కె. శ్రీధర్, చింతలపాలెం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రరెడ్డి,మార్కెట్ కమిటీ సిబ్బంది,భారతమ్మ కాటన్ మిల్ యజమాని రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



నాగారం, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అహర్షితులై బిఆర్ఎస్ పార్టీని వీడి సోమవారం నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి 32 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం అని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దందోల్ మహేష్, నరహరి,రమేష్, లలిత, రాకేష్, నరేష్, రాజీవ్, సంపెటశ్రీనివాస్,పడిశాలబుచ్చిరాములు,చంద్రమౌళివెంకన్న, పడిశాల శేఖర్, పడిశాలరవి, అనంతొజురవి, పెరుమాండ్లచంద్రయ్య, పురుషోత్తం, గుండ్లరత్న, జాటోతుకవిత,పడిశాలవెంకన్న, మోదాలమహేష్, మాలోతుమంగ్య, హరి, కొండశ్రీరాములు, కాతవీరయ్య, రాజేష్, బలికేకిష్టయ్య, మల్లయ్య, దేవరకొండ కిరణ్ బాబు, పడిశాలరఘు, అనంతోజు పోతులూరు, మాలోత్ దసురు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, చింతిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యలమకంటి సోమన్న, పసుపులేటి వెంకంట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కొండ మల్లేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోలిపాక సాయి కుమార్,పరశురాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు గైగుల లింగయ్య, లింగాల అంజయ్య,దేవరకొండ మల్లయ్య, పడిశాల నాగేష్, దేవరకొండ కిరణ్, కొండం వెంకన్న, కోడిమాల వెంకన్న, లింగయ్య, దందోలు గిరి, కళింగరు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

### - మునుగోడులో ప్రారంభం కానీ సీసీఐ పత్తి కొనుగోలు కథనం పై స్పందించిన రెవెన్యూ సీసీఐ మార్కెట్ అధికారులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆరుగాలం కష్ట పడి పండించిన పత్తి పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామంటే సీసీఐ, మార్కెట్ అధికారులు తేమ శాతం పేరిట కొర్రీలు పెడుతూ కొనుగోలును ప్రారంభించకుండ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన విషయంపై సూర్య దినపత్రికలో సోమవారం 'మునుగోడులో ప్రారంభం కానీ సీసీఐ పత్తి కొనుగోలు' అనే కథనం ప్రచురితం అయ్యింది.సూర్య కథనానికి స్పందించిన చండూరు ఆర్డీఓ శ్రీదేవి స్థానిక తహసిల్దార్ ఏమ్ .నరేందర్ సీసీఐ, మార్కెట్ అధికారులు సోమవారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం సీసీఐ కొనుగోలు కేంద్రం ఇంఛార్జి నీమ్జా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన పత్తి రైతుల వాహనాలను తేమ శాతాన్ని పరిశీలించి నిబంధన ప్రకారం వచ్చిన పత్తిని కొనుగోలును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు,సూర్య దినపత్రికకి మరియు మునుగోడు సూర్య ప్రతినిధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ఇంఛార్జి నీమ్జా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విదంగా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.ప్రతి రైతు వాహనం దగ్గరికి వచ్చే తేమ శాతం చూస్తామన్నారు.ఏలాంటి పైరవి లకు తావు లేదన్నారు.రైతులు ఆందోళన పడవద్దన్నారు.యెట్టి పరిస్థితిలోను సీసీఐ కొనుగోలు కేంద్రాలల్లో దళారులకు అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి రవి, సూపర్వైజర్ రాజేందర్, జిన్నింగ్ మిల్ సిబ్బంది సాంబమూర్తి, అంజయ్య, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లెంచాలని డిమాండ్

### కట్టెల శివ కుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ పెండింగ్‌లో 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయుట గురించి తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది విద్యార్థులపైగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ మిస్ ఛార్జీలు విడుదల కాకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని బహుజన విద్యార్థుల అభివృద్ధికై తోడ్పడాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ కలెక్టర్‌ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వలన ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం జరుగుతుంది డబ్బులు వచ్చాకే మీ సర్టిఫికెట్స్ ఇస్తాము అని తెలుపుతున్నారు దీనివలన బహుజన విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉంది. కావున అలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం చూడాలని విద్యార్థుల పక్షాన నిలబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ మెస్ ఛార్జిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల శివతేజ సింగపంగా వరుణ్ పాల్గొన్నారు.



### భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

### చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి ఏజీఎం రాఘవేంద్ర సింగ్

నల్గొండ జిల్లా బ్యూరో




ప్రతి పౌరుడూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి, నిజాయితీగా ఉండడం ద్వారా జాతి నిర్మాణంలో భాగస్వాములు కావచ్చని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా ఏజిఎం డా.రాఘవేంద్ర సింగ్ అన్నారు. సోమవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించే లక్ష్యంతో, భారత ప్రభుత్వం, భారత ఆహార సంస్థ వివిధ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో, సమగ్రత ప్రతిజ్ఞ చేయించిన అనంతరం, దేశ పురోగతి లో భారత ఆహార సంస్థ కృషిని వివరించారు. ప్రధాన మంత్రి గరిబ్ కల్యాణ్ అన్న యోజన, బలవర్ధక బియ్యం పంపిణీ ద్వారా అసమానతలు లేని, ఆరోగ్య భారత నిర్మాణ సాధన లో భారత ఆహార సంస్థ పాత్ర అమూల్యమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు ప్రసాద్, రఘుపతి, శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రాజు, సిబ్బంది డా.సునీత, సమత, సమన్వయ కర్తలు సతీష్ రెడ్డి, అశ్విని సునంద, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంచ రామ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

### హాలియా కంట్రోలర్ సంపత్ కుమార్



హలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో కంట్రోలర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంచారామ క్షేత్రలకు నల్గొండ నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు హలియా బస్టాండ్ కంట్రోలర్ సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పంచారమా క్షేత్రాల బస్సు సౌకర్యం వివరాల గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ 3న 10న 17న డీలాక్స్ బస్సు నల్గొండ నుండి రాత్రి 8గంటలకు బయల్దేరి పంచారమా క్షేత్రలు అమరావతి, బీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం సామర్ల కోట వెళ్ళానున్నట్లు పేర్కొన్నారు. పెద్దలకు పెద్దలకు రు. 2వేలు పిల్లలకు రూ. 23వందలు ఛార్జి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరహరి, శ్రీనివాస్, వెంకన్న, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

చివ్వెంల : ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిపిఎం పార్టీ చివ్వెంల మండలం 8వ మహాసభకు సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లపు దాసుజానయ్య, ఇట్ట మల్ల స్టాలిన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. తప్ప నేటికీ కొనుగోలు ప్రారంభం కాకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 30 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు పారేపల్లి వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చివ్వెంల మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను సిపిఎం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, సిపిఎం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్, మండల కమిటీ సభ్యులు కలగాని సోమయ్య, ఇట్ట మల్ల స్టాలిన్,బొప్పని సులేమాన్,వల్లపు దాసు జానయ్య, గుండాల దుర్గయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఏసోబు, బిక్షం పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతాంగం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : అధికారుల అలసత్వం, ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో నష్టపోతున్నారని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, వ్యాపారస్తులు కలిసి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు పై సమీక్షలు నిర్వహించకుండా ధాన్యం కొనుగోలు పై ఒక విధానం అంటూ లేకుండా ఉండకపోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతులు రైస్ మిల్లులో అమ్ముకుంటున్న సన్న, దొడ్డు రకాల పచ్చిధాన్యానికి ప్రభుత్వం అందించే క్వింటాకు రూ.500ల బోనస్ అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి 17 శాతం ప్రేమ దాటితే కొనుగోలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నదని అన్నారు. అకాల వర్షాల వలన, అధిక పెట్టుబడులతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతు భరోసా, రైతు బీమా అందించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, అద్దంకి సైదేశ్వర రావు, నాయకులు షేక్ అలీ, పరశురాం, మునీర్, ఇబ్రహీం కట్టా శ్రీనివాస్, శాఖమూరి పాపారావు, మహమ్మద్ పాల్గొన్నారు.

# సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా ఘనంగా నిర్వహిద్దాం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : వంద సంవత్సరాల సిపిఐ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిద్దామని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావులు రాములు, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మామిడి వెంకయ్య అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పోరాడుతూ సిపిఐ విజయవంతంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. ప్రజా సమస్యల ఎజెండాగా పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. తెలంగాణలో సిపిఐది మొదటి నుండి క్రియాశీలకమైన పాత్ర అని తెలిపారు. ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి ప్రస్తుత తెలంగాణ ఉద్యమం వరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, జక్కుల రమేష్ స్వామిగాని కృష్ణ, జడ వెంకన్న, వాసుదేవరావు, సుందరి పద్మ, బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.

# ఎకరాకు 30 వేల నష్టపరిహారం అందించాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : అకాల వర్షానికి వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో అకాల వర్షంతో నెలకొరిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటల వివరాలను సేకరించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు తేనె సీతారాములు, తోట సైదయ్య, పార్టీ నాయకులు షేక్ ఖాసీం, సైదా, అరవిందు, నరసింహరావు, బాల సైదులు పాల్గొన్నారు.

# సిమెంటు పరిశ్రమ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## మద్దెపురం రాజు,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట నుండి కొమ్మాయిగూడెం వరకు విస్తరించి ఉన్న సబ్బం గుట్టలను అక్రమంగా ఆక్రమించి రెండు కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేసిన అంబుజా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సబ్బం గుట్టలలో రోడ్డు నిర్మాణం చేసిన ప్రాంతాన్ని గొర్రెల పెంపకందారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల కిందట ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 559 ప్రకారం జీవాల మేత కోసం ఈ గుట్టలను కొమ్మాయిగూడెం,రామన్నపేట గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు కేటాయించిందని గుర్తు చేశారు. సిమెంటు పరిశ్రమ ఏర్పాటు కోసం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన మండల, డివిజన్, జిల్లా రెవిన్యూ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం గుట్టను అనుకొని నిర్మించిన రోడ్డును చూసి చూడనట్లు వ్యవహరించారని, ఆయన విమర్శించారు. రామన్నపేట మండల పరిధిలోని భూమి, నీరు, గాలి, విద్యుత్తు మొదలైన సహజ వనరులు అన్నిటిని లూటీ చేసి నిర్మించే ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల జల, వాయు వాతావరణ కాలుష్యంతో పాటు దుమ్ము ధూలితో కూడిన గడ్డిని తినటం వల్ల గొర్రెలు, మేకలు, పాడిపశువులు శ్వాస, జీర్ణకోశ వ్యాధులకు గురై రైతులు,గొరకాపర్లు,వృత్తిదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఆయన అన్నారు. మండలంలోని గొర్రెల మేకల పెంపకందారులు రైతులు అందరూ వ్యతిరేకిస్తున్నందున ఈ పరిశ్రమకు పర్యావరణ, పరిశ్రమల శాఖలు అనుమతులు ఇవ్వకూడదని, మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి నాగేష్,మండల పర్యావరణ పరిరక్షణ కమిటీ కన్వీనర్ జల్లెల పెంటయ్య,కో కన్వీనర్ రెహాన్,తిరుగుడు మల్లికార్జున్, జిఎంపిఎస్ నాయకులు నీల అయిలయ్య,గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు కనగంటి ఐలయ్య,తీర్వాల మల్లయ్య,తీర్వాల ఐలయ్య, మోటె శీను,ఇస్తారి,బంటు సత్తయ్య, రేపాక లింగస్వామి,బాతుక వెంకన్న,బాతుక మహేష్, బెల్లి లింగస్వామి, నర్సింహ్మా, బుర్ర శ్రీశైలం పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య సేవలను అందించిన గొప్ప వ్యక్తి సోమిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో 50 సంవత్సరాల పాటు తన వైద్య సేవలను పేద ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి స్వర్గీయ డాక్టర్ సోమిరెడ్డి అని కొప్పోజు సూర్యనారాయణ, ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని స్వర్గీయ డాక్టర్ సోమిరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ సోమిరెడ్డి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు తక్కువ ధరకు వైద్యం అందించిన మహానుభావుడు సోమిరెడ్డి అని కొనియాడారు. పలువురు ప్రజా నాట్యమండలి, సామాజిక కళాకారులు స్వర్గీయ డాక్టర్ సోమిరెడ్డి పై రాసిన పాటలను వినిపించారు. కార్యక్రమంలో కస్తాల ఏడుకొండలు, సన్నిధి వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, గుండా రమేష్, ముశం సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, ఆకుల రాము, ములకలపల్లి సీతయ్య, జక్కుల రమేష్, దేవరం మల్లీశ్వరి, సుందరి పద్మ, మామిడి వెంకయ్య పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీకమాస పూజలు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ పార్వతి భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కార్తీక మాస పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రెంటాల రవి శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మలు స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకం వంటి పూజలను నిర్వహించారు. మహిళా భక్తులు దీపాలను వెలిగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, కీత మల్లికార్జున్, చిన్నం సురేష్, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, క్రాంతి రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సహకారం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత విశ్రాంత గణిత అధ్యాపకులు ముడుంబై రామానుజాచార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఈ వెంకటరమణ మాట్లాడుతూ రామానుజచార్యులు నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాలలో గణిత అధ్యాపకులుగా పనిచేసి గత సంవత్సరం మరణించగా వారి కుటుంబ సభ్యులు అతని జ్ఞాపకార్థం వివిధ గ్రూపులలో ప్రతిభ కనబరిచిన అఖిల ,స్రవంతి, ఉష, నవ్య, కావ్య ,జాస్మిన్ ఇతర విద్యార్థులకు ఒక్కొక్కరికి 3000 రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని, రామానుజాచార్యులు కళాశాలలో పనిచేసే రోజుల్లో మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలయేలా కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండే రామానుజాచార్యులు కుటుంబ సభ్యులు విద్యార్థులకు సహకారం అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకిరామ్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకన్న, నరేందర్, నరసింహాచారి, అంజయ్య, రాకేష్ విరు, ప్రసాద్, అపర్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీ ధర్మశాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 6 తారీకు నుండి జనవరి 6వ తారీకు వరకు (60 రోజులపాటు)అయ్యప్ప, శివ, ఆంజనేయ, అన్ని రకాల మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీధర్మశాస్త్ర నూతనకల్ ఉమ్మడి మండల ట్రస్ట్ అధ్యక్షులు కాముని సత్యనారాయణ గురుస్వామి తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప గురు స్వాములతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 6వ తారీఖున ప్రారంభమయ్యే అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన నాయకులు దేవిరెడ్డి నర్సిరెడ్డి 25వేల రూపాయలు శ్రీ ధర్మశాస్త్ర ట్రస్ట్‌కు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు తీగల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల వెంకటరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, కళ్లెం కృష్ణారెడ్డి, కళ్లెం మధు, బద్దం ప్రశాంత్ రెడ్డి, యాస ముత్తారెడ్డి, వెంకన్న, మధు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ డిఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్3 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబం సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించి, తప్పులు లేకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించి,డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరు అంశాలను పూర్తి వివరాలను సేకరించి నివేదికను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, సూపర్డెంట్ జే వినోద్ రెడ్డి, టిఓటి రాజు, ఏవో శ్రీ ఉమా, ఉపాధ్యాయులు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుల గణనను వ్యతిరేకించే పార్టీలకు రాజకీయ సమాధి తప్పదు

### జూకంటి ప్రవీణ్ కుమార్

### రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చైతన్య సదస్సులు

రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఈనెల 6 నుండి 20వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ప్రకటించి కులగనలో భాగస్వామ్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.కులగననణనను వ్యతిరేకించే పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి ఆయా పార్టీలను రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.సోమవారం ఆయన రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపడుతున్న చారిత్రాక నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలన్నారు. కులగణనలో భాగస్వామ్యం కావాలని బీసీలను చైతన్య పరుస్తూ 136 బిసికుల సంఘాలు, మేధావులు,విద్యార్థి, యువజనలు, ఉద్యోగులు ,మహిళలు భాగస్వామ్యం అయ్యేలా 15 రోజులపాటు అలంపూర్ నుండి అదిలాబాద్ వరకు కులగనన చైతన్య సదస్సులు నిర్వహించి కుల గణనలో లక్షలాదిమందిని భాగస్వామ్యం అయ్యేలా అవగాహన కల్పిస్తామన్నారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నావళిలో తలెత్తిన సమస్యలను నివృత్తి చేయడానికి రాష్ట్రస్థాయిలో నోడల్ ఏజెన్సీని నియమించి ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు.కులగనన ప్రక్రియ పూర్తయ్యే వరకు బీసీ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారులు,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో కుల సంఘాల నేతలు వస్పరి సుధాకర్,బైర పాండు,మాపు భాస్కర్, వస్పరి రవి, బాబు,సురేష్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో మహిళా సంఘాల 50 లక్షలు కాజేసిన వీబికే

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని దుబ్బాక గ్రామంలో గత 10 సంవత్సరాలుగా గ్రామంలోని మహిళా సంఘాల 50 లక్షల రూపాయల కజేశారడని, సోమవారం మండల కేంద్రంలో చిట్యాల భువనగిరి రహదారిపై గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అనంతం ఎంపిడిఓ కార్యాలయంలో ముందు ఎస్ బిఐ బ్యాంకు ముందు ధర్నా చేశారు అనంతం ఎంపిడిఓ భూక్యా యాకుబ్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ భూక్యా యాకుబ్ నాయక్ మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన వీబికే పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాల సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# సాగర్ ప్రధాన జలవిద్యుత్ ఎస్పీఎఫ్ ఎస్ఐ నాగేశ్వరరావు బదిలీ

### ఎస్ఐ నాగేశ్వరరావు సేవలు అభినందనీయం డీఎస్పీ

### ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం

### అసిస్టెంట్ కమాండెంట్ ఎం.ఎస్ రెడ్డి

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : వృత్తిపట్ల బాధ్యత అంకితభావంతో ఉన్నతాధికారుల పట్ల విధేయతగా కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని,నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం ఎస్ రెడ్డి, అన్నరు,సోమవారం నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ ఎస్ పి ఎఫ్,ఎస్సై నాగేశ్వరరావు బదిలీ అయిన సందర్భంగా పైలాన్ ఎస్పీఎఫ్ డీఎస్పీ కార్యాలయంలో ఎస్సై నాగేశ్వరావుకు డి.ఎస్.పి ఎమ్మెస్ రెడ్డి,సాలువాతో సన్మానించరు,మరియు జల విద్యుత్,ఆర్ ఐ ప్రతాప్ నాయుడు, ఎస్సైని సన్మానించారు,నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్సై రఘుబాబు, ఏ ఎస్ఐలు పుల్లయ్య,మహమ్మద్,జెన్కో ఏఎస్ఐలు శ్రీను, అంబు, డిడి రెడ్డి, బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగేశ్వరరావుని సాలువాతో సన్మానించారు, నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రంలో ఎస్సై నాగేశ్వరరావు హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రయనికి బదిలీ అయ్యారు,ఈ సందర్భంగా డి.ఎస్.పి ఎమ్మెస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సహజం ఉద్యోగి విధులు నిర్వహించిన చోట ప్రజల మన్ననలు పొందాలన్నారు ఇంతకాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం మన నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ కు గర్వకారణమనం తాము ఎక్కడ వీదులు నిర్వహించిన,అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ఎస్పీఎఫ్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు,ఈ సందర్భంగా జెన్కో సీఐ ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ విధులు నిర్వహణలో ఎస్సై నాగేశ్వరరావు అంకిత భావంతో విశేష సేవలందించరు, విధులు నిర్వహించిన చోట ప్రజల మన్ననలు పొందాలన్నారు,బదిలీపై వెళ్తున్న ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు నిజమైన త్యాగధనులు

### దామరచర్ల మండల మహాసభలో జూలకంటి

దామరచర్ల, మేజర్‌న్యూస్ : కమ్యూనిస్టులు నిజమైన త్యాగధనులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం దామరచర్ల మండల 8వ మహాసభ సిపిఎం కార్యాలయంలోని ఎండి మక్బూల్ సాహెబ్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనాడు పదవుల కోసం ఆశపడకుండా ప్రజా సమస్యలే పరిష్కార ఏజండగా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నామని ఆస్తులను ప్రాణాలను త్యాగం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ నాయకులకే దక్కుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గ్రామస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతం పేరిట రాజకీయం చేస్తూ రాజకీయ ప్రయోజనాలు మోడీ ప్రభుత్వం పొందుతుందని విమర్శించారు. ప్రజల్లో ఐక్యత లేకుండా చేసి వారిలో మతవిద్దేశాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రజలకు దేశ సంపాదనను పంచాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ నాయకులు దోచిపెడుతూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఒక దేశం ఒకే ఎన్నికల నిర్వహించాలని కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు. రాష్ట్ర హక్కులను కాల రాష్ట్రానికి కేంద్రం ఈ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా ఉద్యమాలు చేయాలని సూచించారు. పార్టీ నిర్మాణ పరంగా బలోపేతం చేయాలని కోరారు. కమ్యూనిస్టు కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరారు. సమావేశాలు నిరణతరం నిర్వహించినారు. అనంతరం నూతన కార్యదర్శిగా వినోద్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఏర్ర నాయక్, దయానంద్, ఖాజా మొయినోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్,రాగిరెడ్డి మంగా రెడ్డి, శశిధర్ రెడ్డి, ఎండి అంజాద్, ఆయూబ్,మండల నాయకులు పాపానాయక్, బి.కోటిరెడ్డి, పి.గోపి, దుర్గయ్య, ఎస్.కె.సుబాని, మట్టయ్య, వెంకటయ్య, బి.శ్రీను, విజయ్, శ్రీహరి, అంజయ్య, ఎస్.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పాదయాత్రతో పార్టీ బలోపేతం ఖాయం

శాలిగౌరారం, నవంబర్ : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అభిమానుల కోరిక మేరకు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేపడతానని ప్రకటించడం హర్షణియమని శాలిగౌరారం మండలం బిఆర్ఎస్వి కార్యదర్శి ఇంద్రకంటి రమేష్ అన్నారు.అయన ఊట్కూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిపేద ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్నారు.10 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పోలీస్ వ్యవస్థ రోడ్డు ఎక్కి ధర్నా నిరసనలు తెలిపే పరిస్థితికి వచ్చిందన్నారు.రానున్న రోజుల్లో కేటీఆర్ పాదయాత్ర చేసి ప్రతి గడపను తాకి అన్యాయం జరిగిన ప్రతి ఒక్కరినీ కలిసి అందరిలో మమేకం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### తహసిల్దార్ బక్క శ్రీనివాస్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆరుగాలం కష్టించి పండించిన వరిపంట అమ్మకం విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాసిల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలో ఉన్న ఐకెపి సెంటర్‌ను సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరిపంటను అమ్మి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న వసతులను ఆయన పరిశీలించారు. మ్యాచర్ పనితీరును ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయ్, సెంటర్ సిబ్బంది పగడాల శంకర్ తదితరులు ఉన్నారు.

# కుటుంబ సభ్యుల వివరాలు పూర్తిగా అడిగి తెలుసుకోవాలి

### మండల స్పెషల్ అధికారి వేణుగోపాల్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యుమరేటర్లు పూర్తిగా అడిగి తెలుసుకుని దరఖాస్తు ఫారాన్ని నింపాలని మండల స్పెషల్ అధికారి వేణుగోపాల్ అన్నారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులకు అవగాహన సదస్సును మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాసులు హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. 75 కాలమ్స్ మీద శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి రవికుమార్, ఏపీవో వివేక్, ఏపీఎం ప్రభాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి

మునుగోడు, మేజర్‌న్యూస్ : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి అన్నారు. సోమవారం మండలంలోని పలివెల, కిష్టాపురం, కొంపెల్లి, కొరటికల్లు, బీరెల్లిగూడెం గ్రామాలలో డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో మునుగోడు మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కే.మురళితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు దర కల్పించి దళారుల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో వరి ధాన్యం కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే ముందే తమ పోలంలో ఆర బెట్టుకొని తీసుకొని రావాలి అని తెలిపారు.ఏలాంటి తాలు మరియు మట్టి పెల్లలు మరియు దుమ్ము ధూళి లేకుండా చేసుకోవాలి అన్నారు.ప్రతి రైతు తేమ శాతం 17% లోపు ఉండే విదంగా చూసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కోనుగోలు చేసి మిల్లుకు పంపించి మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు పడే చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఏమ్.నరేందర్, ఇంఛార్జి మండల అభివృద్ధి అధికారి మేకల విజయ్ భాస్కర్, ఏపియం దాసరి మైసేశ్వరరావు, వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు పాలకూరి యాదగిరి, దుర్గ భవాని, వెలుగు సీసీలు శ్రీనివాస్, శంకర్, అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు దిపిక,విఓఏలు,రైతులు పాల్గొన్నారు.

సూర్య



# శివ నామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

## ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా దేవాలయాలు భక్త జనం తో పోటెత్తాయి. సోమవారం మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అదేవిధంగా మండలంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయం, కురుమ పెల్లి శివాలయం కురుమే డు శివాలయం, వెంకటంపేట శివాలయం, వివిధ గ్రామాలలో భక్తులు శివయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమేడు గ్రామంలో శివ భక్తులు శివాల యంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.

# కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే పై టామ్ టామ్ చేయండి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే కార్యక్రమం హాలియా మున్సిపాలిటీలో శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈనెల 6 నుండి చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై టామ్ టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దని, పూర్తి జాగ్రత్తగా వివరాలు సేకరించాలని కలెక్టర్ అన్నారు. కేటాయించిన ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని, సర్వేకి వెళ్లిన సమయంలో ఒకవేళ ఎవరైనా ఇంట్లో లేనట్లయితే మరోసారి ఆ ఇల్లును సందర్శించాలని, వివరాలు సేకరించిన తర్వాత ఇండ్లకు స్టిక్కర్ అతికించాలని చెప్పారు. ఎన్యుమరేటర్లు 6 తేదీ నుండి సర్వేకు వస్తున్నందున జిల్లాలోని గృహ కుటుంబ యజమానులందరు ఆధారాలతో సహా అందుబాటులో ఉండాలని కోరారు. సమగ్ర సర్వేను వివరాలను గోప్యంగా ఉంచాలని, పూర్తి శ్రద్ధగా పనిచేసి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందని, అందువల్ల బాధ్యతగా సర్వే చేయాలని చెప్పారు .ఈ సర్వే కేవలం రాష్ట్రంలో సమాచార నిమిత్తం ,ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే ఫారాలలోని ఖాళీలను ఎలా పూరించాలో తెలియజేయడమే కాకుండా ప్రశ్నావలి పై ఎన్యుమరేటర్లకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, టిపిఓ సోమయ్య మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ మండల ప్రత్యేక అధికారి బిక్షపతి మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ధ్యేయంగా కృషి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బజారుకు సిసి రోడ్లు, అవసరమున్న చోట సైడ్ డ్రైనేజీలు, నిర్మాణం కోసం మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించానని తెలిపారు. గత ప్రభుత్వం స్మశాన వాటికలు నిర్మాణాలు తప్ప అభివృద్ధి లేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని, తిరుమలగిరి మండలంలో తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన జరిగిందని చెప్పారు. తిరుమలగిరిలో 30 ఏళ్ల నుండి అమలు కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని, విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. తాటిపాముల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లోని అందరూ నాయకులు పార్టీలకతీతంగా ఏకమై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. తాటిపాముల నుండి గుండాల మండలం వస్తకొండూర్ గ్రామానికి మధ్య బిక్కేర్ వాగు పైన బ్రిడ్జి నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. బీసీ ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘం భవనాన్ని, మధునాతన గదులతో పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ బాబురావు, ఏఈ మహేష్, ఎంపీడీవో లాజర్, ఎంపీవో బీమ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్, పేరాల వీరేష్ కందుకూరు లక్ష్మయ్య, నాయిని కృష్ణ, పులిమామిడి యాదగిరి, నాయిని నర్సయ్య, వై. సుదర్శన్, ఎర్ర యాదగిరి, బోయపెల్లి కిషన్, సజ్జన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# సీతారామచంద్రస్వామి ప్రథమ వార్షికోత్సవం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : కీతవారిగూడెం నందు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవము అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ దేవాలయానికి మామిడి తోరణాలు తదుపరి గణపతి పూజ పంచసూక్తలతో పంచామృత అభిషేకములు సహస్రనామార్చనము విశేషాలంకరణ దేవాలయ ప్రాంగణంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నీరాజనం. నిర్వాహకులచే కార్యక్రమము గ్రామ పెద్దలు కీతా కోటయ్య కనకమ్మ దంపతుల మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు దీక్షా వస్త్రాలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయ నూతన కమిటీ ఎన్నిక

దామరచర్ల, మేజర్‌న్యూస్ : కళ్ళపల్లి గ్రామంలోని శ్రీ బంగారు మైసమ్మ దేవస్థాన అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండలం మల్లెపల్లి గ్రామంలోని శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానమునకు 14 మంది సభ్యులతో కూడిన పాలకమండలిని ఖరారు చేస్తూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవెన్యూ దేవదాయశాఖ హైదరాబాద్ వారు ఉత్తర్వులు జారీ చేయగా ఆలయ ప్రాంగణం నందు పాలకమండలి సభ్యులు బాధ్యతల స్వీకరణ మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డిసిసి కేతావత్ శంకర్ నాయక్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కా ర్యనిర్యహాధికారి గుజ్జులా కొండారెడ్డి దేవాలయ సాంప్రదాయము ప్రకారము పూర్ణకుంభంతో అథితులకు స్వాగతము పలికారు. అనంతరం అమ్మవారి శ్రేష వస్త్రము పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారు చాలా మహిమ గల దేవతయని దేవాలయము వద్ద భక్తుల మౌలిక వసతులు కల్పనకు ఆలయ కమిటీ కృషి చేయాలని దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయము సహకారాలు అందిస్తామని తెలిపారు.ఆలయ చైర్మన్ గా ధీరావత్ దస్రు నాయక్ నెంబర్లుగా జాను అమ్మ చిన్ని సైదులు లక్ష్మమ్మ బోజియా మంగ్య మమత సుధాకర్ బాలు బహదూర్ కిషన్ సైదునాయక్ ఎక్స్ ఆసియాన్ నెంబర్లుగా మాలు నాయక్ బాధితులు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ డిసిసి శంకర నాయక్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ గాజుల శ్రీనివాస్ పోదిలే శ్రీనివాస్ రామలింగయ్య రామవతు రవితేజ, కల్లేపల్లి మాజీ సర్పంచులు జనార్దన్ నాయక్ లింగా నాయక్ మాజీ ఎంపీటీసీ నెహ్రూనాయక్ కల్లేపల్లి మాజీ చైర్మన్ పాచు నాయక్ బాప్య నాయక్ మన్య మిషియా అమ్మవారి వారసులు ధీరావతు వంశస్థులు వెంకటేశ్వర్లు నాయక్ లింగా నాయక్ రామ్మోహన్‌నాయక్ పాల్గొన్నారు.



